# సీఎం సభను విజయవంతం చేయాలి

మధిర, నవంబర్ 16: ఈ నెల 21న జరిగే సీఎం కేసీఆర్ బహిరంగసభకు 50 వేల మందిని సమీకరించాలని మధిర అసెంబ్లీ అభ్యర్థి లింగాల కమల్‌రాజు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్నారు. మధిర బీఆర్ఎస్ కార్యాలయంలో ముదిగొండ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ అధ్యక్షతన గురువారం జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. నియోజకవర్గంలోని మండలాల నుంచి భారీ జనసమీకరణకు నాయకులు కృషి చేయాలన్నారు. 21న ఉదయం 11 గంటలకు సీఎం కేసీఆర్ బహిరంగసభ ఉంటుందని, వచ్చిన కార్యకర్తలకు, నాయకులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా బాధ్యతగా తీసుకొచ్చి తీసుకెళ్లాలన్నారు. ఈ సభతో మధిరకు ఒక ప్రత్యేక గుర్తింపు వచ్చేలా చూడాలని సీఎం కేసీఆర్ ఈ సభను చూసి విజయం ఖాయమైందని చెప్పేలా జనాన్ని తరలించాలన్నారు. సమావేశంలో డీసీసీబీ వైస్‌చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, జడ్పీటీసీలు శీలం కవిత, కిశోర్, ఎంపీపీ దేవరకొండ శిరీష, నాయకులు రంగిశెట్టి కోటేశ్వరరావు, చిత్తారు నాగేశ్వరరావు, చావా రామకృష్ణ, పెంట్యాల పుల్లయ్య, చేబ్రోలు మల్లికార్జునరావు, రావూరి శ్రీనివాసరావు, కనుమూరి వెంకటేశ్వరరావు, రైతుబంధు సమితి కన్వీనర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.


ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న లింగాల కమల్‌రాజు

## బీఎల్వోలు అప్రమత్తంగా ఉండాలి

ముదిగొండ, నవంబర్ 16 : ఎన్నికల సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో బీఎల్వోలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ వై రామారావు సూచించారు. ఓటర్ స్లిప్పులను వెంటనే ఓటర్లకు అందించాలని అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో గురువారం బీఎల్వోలకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన బీఎల్వోలకు ఓటర్ స్లిప్పులను అందించి మాట్లాడారు. ఓటర్ కార్డుతో పాటు ఈ స్లిప్పు కూడా ఓటు వేసేటప్పుడు తీసుకు వచ్చేలా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో అశోక్, ఎంపీవో సూర్యనారాయణ, ఆర్ఐ వహీదా తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న తహసీల్దార్ రామారావు

# బీఆర్ఎస్ శ్రేణుల ముమ్మర ప్రచారం




మధిర : రాయపట్నంలో ప్రచారం నిర్వహిస్తున్న రంగిశెట్టి కోటేశ్వరరావు, కార్యకర్తలు, మధిరలో ప్రచారం నిర్వహిస్తున్న కౌన్సిలర్లు

మధిర, నవంబర్16: మధిర మండలం రాయపట్నం గ్రామంతో పాటు, మధిర మున్సిపాలిటీలో బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు గెలుపును కాంక్షిస్తూ గురువారం ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, ఎన్నికల సందర్భంగా సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను వివరిస్తూ ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు రంగిశెట్టి కోటేశ్వరరావు, మొండితోక లత, కనుమూరి వెంకటేశ్వరరావు, అరిగె శ్రీనివాసరావు, ధరావత్ మాధవి, కటారి రాఘవరావు, యన్నంశెట్టి అప్పారావు, సయ్యద్ ఇక్బాల్, రాము, కపిలవాయి జగన్మోహన్‌రావు, ముఖ్యకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చింతకాని, నవంబర్ 16 : సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలోని అన్ని అంశాలను పల్లెల్లోని ఓటర్లకు వివరించాలని బీఆర్ఎస్ నాయకుడు కురుగంట్ల రవీందర్‌రెడ్డి అన్నారు. రామకృష్ణాపురం గ్రామంలో మధిర నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లింగాల కమల్‌రాజ్ గెలుపును కాంక్షిస్తూ గురువారం ముమ్మర ప్రచారంం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని అన్నారు. మండలంలో పలు గ్రామాల్లో విస్తృతంగా నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన ప్రచార కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, బూత్ కన్వీనర్లు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


చింతకాని : ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న రవీందర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

## నేడు మండలంలో కమల్‌రాజు పర్యటన

బోనకల్లు, నవంబర్16: బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు శుక్రవారం మండలంలో ప్రచార కార్యక్రమంలో పాల్గొంటారని మండల అధ్యక్ష, కార్యదర్శులు చేబ్రోలు మల్లికార్జునరావు, మోదుగుల నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. సీతానాగారం, పెద్దబీరవల్లి, జానకీపురం, చిన్నబీరవల్లి, నారాయణపురం, రామాపురం, రావినూతల గ్రామాల్లో కమల్‌రాజుతో పాటు రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు తదితరులు పర్యటిస్తారని తెలిపారు. కార్యకర్తలు, నాయకులు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

## ఎన్నికల ఖర్చుల వివరాలు పరిశీలన

మధిర, నవంబర్16: అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల ఖర్చులకు సంబంధించిన రికార్డులను ఎన్నికల ఖర్చుల పరిశీలకులు పరిశీలిస్తారని మధిర రిటర్నింగ్ అధికారి జీ.గణేశ్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలోని పోటీచేసే అభ్యర్థులు ఇప్పటి వరకు వారు ప్రచార, ఇతరత్రా ఖర్చులకు సంబంధించిన వివరాల రికార్డులను ఈ నెల 18, 23, 28 తేదీల్లో రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పరిశీలిస్తారని పేర్కొన్నారు. అభ్యర్థులు ఎన్నికల అధికారులకు సహకరించాలని అన్నారు.

## ఎన్నికల బరిలో 15 మంది అభ్యర్థులు

మధిర, నవంబర్16: మధిర అసెంబ్లీ స్థానానికి 15 మంది అభ్యర్థులు పోటీలో నిలిచినట్లు ఎన్నికల అధికారి జీ.గణేశ్ తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లింగాల కమల్‌రాజు, బీజేపీ అభ్యర్థిగా పెరుమాళ్లపల్లి విజయరాజు, కాంగ్రెస్ అభ్యర్థిగా మల్లు భట్టివిక్రమార్క, సీపీఎం అభ్యర్థిగా పాలడుగు భాస్కర్‌తో పాటు ఇతర పార్టీల నుంచి అభ్యర్థులు పోటీలో నిలిచారన్నారు. వీరికి గుర్తులు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కేటాయించడం జరిగిందని ఆయన వివరించారు.




చింతకాని : నాగులవంచ, పాతర్లపాడులో ప్రచారం

## ఆరుతడి పంటలతో రైతులకు అధిక ఆదాయం

చింతకాని, నవంబర్ 16 : ఆరుతడి పంటలతో రైతులకు అధిక ఆదాయం ఉంటుందని మధిర వ్యవసాయ పరిశోధనా సంస్థ ప్రిన్సిపాల్ రుక్మిణీదేవి అన్నారు. బస్వాపురం రైతువేదికలో స్థానిక రైతులకు యాసంగిలో వరికి బదులుగా వేయాల్సిన పంటలు, సమగ్ర యాజమాన్య పద్ధతులపై రైతులకు గురువారం ఒక్కరోజు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు. పల్లెల్లో రైతాంగం రైతు వరికి బదులు మార్కెట్‌లో డిమాండ్ ఉన్న కంది, మినుములు, పెసలు తదితర పంటలను వేసి వ్యవసాయాధికారుల సూచనలు పాటిస్తూ అధిక లాభాలు గడించాలని అన్నారు. సేంద్రియ ఎరువుల వాడకం పెంచాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారులు ఎం గోవర్ధన్, శైలజ, ప్రగతికుమారి, కిరణ్‌రెడ్డి, భరత్, ఫణి, ఆలీబాబా, పల్లెల నాగయ్య, ఏఈవోలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.


శిక్షణ పొందిన రైతులతో వ్యవసాయాధికారులు, శాస్త్రవేత్తలు